అందుబాటులోకి.. మాన్‌సూన్ బృందాలు

సర్కిల్ కార్యాలయాల పరిధిలోని నాలాల్లో చేపట్టిన పూడికతీత పనులు

వానకాలంలో సమస్యలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు

టెండరింగ్ ప్రక్రియ కొనసాగుతోంది

మాన్‌సూన్ బృందాల ఏర్పాటు కోసం టెండరింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జోన్ పరిధిలోకి వచ్చే ఐదు సర్కిల్ కార్యాలయాలలో మాన్‌సూన్ బృందాలను ఏర్పాటు చేసేందుకు పది కోట్ల రూపాయలు విడుదలయ్యాయి. టెండరింగ్ ప్రక్రియ పూర్తి కాగానే మాన్‌సూన్ బృందాలు అందుబాటులోకి వస్తాయి.

-సహదేవ్ రత్నాకర్, ఎస్ఈ

వర్షం కురిసిన సందర్భంగా నిలిచి పోయిన నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టిన మాన్‌సూన్ సిబ్బంది (ఫైల్)

అబిడ్స్, మే 28 : వర్షాకాలంలో వర్షం నీరు నిలిచి పోకుండా ఉండడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ చర్యలలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా మాన్‌సూన్ బృందాలను రంగంలోకి దింపనున్నారు.

పది కోట్ల వ్యయంతో ఏర్పాటు..

జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ పరిధిలోని ఐదు సర్కిల్ కార్యాలయాల పరిధిలో పది కోట్ల వ్యయంతో మాన్‌సూన్ బృందాల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మాన్‌సూన్ బృందాల ఏర్పాటు టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే బృందాలు అందుబాటులోకి వస్తాయని జోన్ ఎస్ఈ సహదేవ్ రత్నాకర్ తెలిపారు. ఓ జీపు, అవసరమైన పరికరాలు, నలుగురు కార్మికులతో బృందాలు కొనసాగుతాయి. వీటితో పాటు సెంట్రల్ ఎమర్జెన్సీ సిబ్బంది రంగంలోకి దిగుతారు. నీరు నిలిచి పోయినట్లు సమాచారం అందిన వెంటనే బృందాలు రంగంలోకి దిగి సాఫీగా వెళ్లేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటాయి. మ్యాన్‌హోల్‌లపై పేరుకు పోయిన చెత్తను తొలగించడంతో పాటు పై కప్పులను తెరిచి నీరు పోయేంత వరకు పర్యవేక్షిస్తారు. మెహిదీపట్నం, కార్వాన్, గోషామహల్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిల్ కార్యాలయాల పరిధిలోని నాలాల్లో పూడికతీత పనులను చేపడుతున్నారు. వర్షాలు కురిసినప్పుడల్లా వర్షం నీరు నిలిసి పోయే ప్రాంతాల్లో స్టాటిక్ టీంలను రంగంలోకి దింపేందుకు చర్యలు చేపడుతున్నారు. వృక్షాలు కూలితే వాటిని వెంటనే తొలగించేందుకు సెంట్రల్ ఎమర్జెన్సీ స్క్వాడ్‌తో పాటు మాన్‌సూన్ బృందాలు పని చేస్తాయి.

ఫిర్యాదు చేస్తే వాలిపోతారు..

వర్షాలు కురిసిన సమయంలో ప్రజల ఫిర్యాదు అందిన వెంటనే ప్రాంతానికి మాన్‌సూన్ బృందాలు చేరుకుంటాయి. వర్షం నీరు నిలిచి పోకుండా అవసరమైన చర్యలు తీసుకుంటారు. అంతే కాకుండా వర్షం నీటిని తోడి వేస్తారు. చెట్టు కొమ్మలు రహదారి మధ్యలో విరిగి పడితే ప్రజలు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే తొలగించి వేస్తారు.

విద్యానగర్ మోచీ కమిటీ రద్దు

ఐదేండ్ల పదవీకాలం ముగిసినందున విద్యానగర్ మోచీ కమిటీని రద్దు చేస్తున్నట్లు అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పి.నర్సింగ్‌రావు తెలిపారు. కమిటీ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం త్వరలోనే జనరల్‌బాడీ సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కమిటీ ఎన్నుకుంటామన్నారు.

- అంబర్‌పేట

ప్రజలకు అందుబాటులో ఉంటాం

ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం దారుస్సలాంలో వివిధ డివిజన్ల ప్రజలు ఎమ్మెల్యేను కలిసి సమస్యలు విన్నవించారు. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

- మెహిదీపట్నం

ఆర్మీ సిబ్బందికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నంలో ఉన్న 13 డోగ్రా రెజిమెంట్ ఆర్మీ సిబ్బందికి ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ శంకర్రాజు ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలపై పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటపుడు సీటు బెల్ట్ ధరించాలని, సిగ్నల్ వద్ద లైన్ దాటరాదని, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయరాదని ఏసీపీ శంకర్రాజు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే జరిగే పరిణామాలను ప్రదర్శించారు. లెఫ్టినెంట్ కల్నల్ అనిమేశ్, మేజర్ అజయ్, లెఫ్టినెంట్ గణేశ్ చౌదరి, ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

- మెహిదీపట్నం / తెలుగు యూనివర్సిటీ

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, మే 28 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

11 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు

బాలాజీనగర్, సత్యనారాయణనగర్, మందులగూడ, ఉషోదయ కాలనీ, ప్రియా కాలనీ, నవోదయ కాలనీ, వీబీజీ గార్డెన్, పూల మార్కెట్, గుడిమల్కాపూర్, రాజీవ్ గాంధీ నగర్, డిఫెన్స్‌కాలనీ, బాపూనగర్, మెహిదీ కాలనీ, జితేందర్ ఫ్లోర్ మిల్‌ప్రాంతాలు

మధ్యాహ్నం 12:30 నుంచి 2 గంటల వరకు

ఎస్‌బీఐ కాలనీ, ప్రియా కాలనీ, హీరానగర్, మహేశ్‌నగర్, చైతన్య కాలేజ్, లంగర్ హౌస్, రింగ్ రోడ్, వినాయకనగర్, హరిదాస్‌పురా, అలంకార్ థియేటర్

మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు..

సప్తగిరి కాలనీ, ఖాదర్ బాగ్, రాక్‌హిల్స్ కాలనీ, బహదూర్ యార్ జంగ్ కాలనీ, సర్దార్‌బాగ్, జ్యోతినగర్ ప్రాంతాలు

3 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు..

పద్మనాభనగర్, కరోల్‌బాగ్, లక్ష్మీనగర్, సప్తగిరి కాలనీ, నానల్‌నగర్ క్రాస్‌రోడ్, రాఘవస్కూల్, పీఅండ్‌టీ కాలనీ ప్రాంతాలు

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు..

మిలటరీ హాస్పిటల్, ఇందిరానగర్, ఫ్లోర్ మిల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఆజామాబాద్ డివిజన్ పరిధిలో..

ముషీరాబాద్ : ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా బుధవారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయభాస్కర్ తెలిపారు.

ఉదయం 10:30 నుంచి 12 గంటల వరకు..

గోల్నాక, తిలక్‌నగర్ ఫీడర్‌ల పరిధిలోని మారుతీనగర్, జైస్వాల్ గార్డెన్, తిరుమలనగర్, తిలక్‌నగర్, 6 నంబర్ ఎక్స్ రోడ్, అంబర్‌పేట్ మెయిన్ రోడ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు..

తులసీనగర్ ఫీడర్ పరిధిలోని తులసీనగర్, గోల్నాక, 6 నంబర్ మెయిన్ రోడ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మధ్యాహ్నం 2:30 నుంచి 4గంటల వరకు..

సీఈ కాలనీ ఫీడర్ పరిధిలోని శివం, శారదానగర్, సాయిబాబానగర్, ఈ సేవా, బాగ్ అంబర్‌పేట్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు..

అయ్యప్ప టెంపుల్ ఫీడర్ పరిధిలోని సాయిదత్తా నర్సింగ్ హోమ్, శివం, టెలిఫోన్ ఎక్సెంజ్, మల్లికార్జునగర్, ఎరుకలబస్తీ పరిసర పాంతాల్లో కరెంటు సరఫరా ఉండదు.

యాదాద్రి భువనగిరి, స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామిని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ కుటుంబసభ్యులతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

- గోల్నాక

తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

చిక్కడపల్లి, మే 28 : తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని పలువురు సాహితీవేత్తలు అన్నారు. భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ స్మారక జాతీయ సాఫల్య, ఎన్టీఆర్ కళాసేవా రంగాల ప్రతిభా పురస్కారాలను వివిధ రంగాల్లో రాణిస్తున్న ప్రముఖులకు ప్రదానం చేశారు. అనువాద ఫౌండేషన్ చైర్మన్ కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నిర్మాత నందమూరి మోహనకృష్ణ, హైకోర్ట్ విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, ఎన్‌టీఆర్ లిటరేచర్, వెబ్‌సైట్ కమిటీ చైర్మన్ టి.డి. జనార్దన్, రిటైడ్ ఐఆర్ఎస్ అధికారి ఎం. నరసింహప్ప, సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, శతచిత్ర నిర్మాత సినీ మోగుల్ తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సినీ నిర్మాత కంరనేని రవిశంకర్, ప్రముఖ కవి డాక్టర్ జెల్దీ ప్రభాకర్, ప్రముఖ భాషా వేత్త రాజావాసిరెడ్డి మల్లీశ్వరి, ప్రముఖ సాహితీవేత్త రాధాకుసుమ, తిరుమెళ్ల కల్యాణి హాజరయ్యారు. ఎన్‌టీఆర్ స్మారక జాతీయ జీవన సాఫల్య పురస్కారాన్ని ఎన్టీఆర్ లిటిరేచర్, వెబ్‌సైట్ కమిటీ చైర్మన్ టి.డి. జనార్దన్‌కు అందజేశారు.

టి.డి. జనార్దన్‌కు ఎన్టీఆర్ స్మారక జాతీయ సాఫల్య పురస్కారాన్ని అందజేస్తున్న నందమూరి మోహనకృష్ణ

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మంగళవారం రాంనగర్ ఈ సేవా వద్ద శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం. – చిక్కడపల్లి

31న గోదారంగనాథస్వామి వార్షికోత్సవం

నానల్‌నగర్ డివిజన్ తిరుపల్లిగడ్డ ఫ్లోర్ మిల్ ఇందిరానగర్ వద్ద ఉన్న కోవెల రంగనాయక స్వామి ఆలయంలో 31న శ్రీ నృసింహస్వామి సమేత గోదా రంగనాథస్వామి మొదటి వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు అమ్మవారి ఉపాసకులు సిరుగుమల్లె రాజువర్తాద్ తెలిపారు. ఆలయ పునర్నిర్మాణం జరిగి సంవత్సరమైన సందర్భంగా వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు ఆలయం ఆవరణలో వార్షికోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆలయం ముందు భాగంలో స్తంభాలకు వెండి, బ్రాస్ తొడుగులను ఏర్పాటు చేసే పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ సభ్యులు జనార్దన్, నరసింగ్‌రావు పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలి

బాగ్‌అంబర్‌పేట డివిజన్ మహంకాళి అమ్మవారి టెంపుల్ పక్క వీధిలో వెంటనే ప్యాచ్‌వర్క్ పనులు చేయాలని కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి సంబంధిత అధికారులకు చెప్పారు. రోడ్డును తవ్వి తాగునీటి పైపులైన్ పనులు చేపట్టి.. మట్టికుప్పలు అలాగే వదిలివేయడంతో స్థానికులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన కార్పొరేటర్ వాటర్‌వర్క్స్ సిబ్బందిని పిలిచి మట్టికుప్పలను తొలగింపజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి, నాయకులు మిర్యాల శ్రీనివాస్, గోవిందు అర్జున్, వెంకటరమణరాజు, సిబ్బంది కమలాకర్, ఎస్ఎఫ్ఏ హరినాథ్ గౌడ్, సుధాకర్ పాల్గొన్నారు.

- అంబర్‌పేట

ఆటోమోటర్ కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, మే 28 : ఆటో మోటర్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో, మోటర్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా 8వ మహాసభను మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. అన్ని విషయాల్లో అభివృద్ధి అని చెప్పుకుంటున్న దేశంలో అసమానతలు ఎందుకున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. యూనియన్ అధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ(ఎంఎల్) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం. హన్మేశ్, ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అధ్యక్షురాలు ఎస్.ఎల్. పద్మ, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగం గౌడ్, ప్రభాకర్, నిస్సార్, అష్జల్, రవీందర్, ఖాజామియా, నారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ

వ్యక్తి అనుమానాస్పద మృతి

-ఇద్దరిపై కేసు నమోదు

కార్వాన్, మే 28 : కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ బెల్టు షాపులో సోమవారం రాత్రి ఓ వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన కేసులో బెల్టు షాపు నిర్వాహకుడు సత్యనారాయణసింగ్‌తో పాటు అతని కొడుకు రోహిత్‌సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రామస్వామి తెలిపారు. లక్ష్మీనగర్‌లోని ఓ ఇంట్లో నిర్వహిస్తున్న బెల్టు షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్నారు. ఈ క్రమంలో స్థానికులు కొందరు ఇక్కడ మద్యం కొనుగోలు చేసి ఇక్కడే సేవిస్తుంటారన్నారు. ఇదే క్రమంలో దినసరి కూలీ పల్లపు యాదగిరి(60) సోమవారం రాత్రి మద్యం సేవించి అక్కడే మరణించడంతో యాదగిరి కొడుకు శ్రీనివాస్ తన తండ్రిని బెల్టు షాపు నిర్వాహకులు కొట్టడం వల్లే చనిపోయాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించామని, బెల్టు షాపు నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రామస్వామి తెలిపారు.

మైనర్‌కు వేధింపులు..

యువకుడి రిమాండ్

కాచిగూడ, మే 28: పెండ్లి చేసుకోవాలని ఓ మైనర్ వెంటపడుతున్న యువకుడిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చిలకలగూడకు చెందిన విజయ్‌భాస్కర్ కుమారుడు జి.నితిన్‌కు కొన్ని నెలల క్రితం చెప్పల్‌బజార్ ప్రాంతానికి చెందిన మైనర్‌తో పరిచయం ఏర్పడింది. దీంతో ఫోన్ నంబర్ తీసుకొని పెండ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడు. నితిన్ అందమైన అమ్మాయిలను పరిచయం చేసుకొని మాయమాటలు చెబుతూ బుట్టలో వేసికొని లొంగదీసుకోవడం అలవాటు. కొన్ని నెలలుగా మైనర్ వెంటపడుతుండటంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్సై రవికుమార్ మంగళవారం నితిన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

జాబ్ మేళాకు విశేష స్పందన..74 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు

కవాడిగూడ, మే 28 : జాబ్‌మేళాలు అంటే ఇంజినీరింగ్ కళాశాలలకు మాత్రమే పరిమితం అయ్యేవని, ఇప్పుడు స్థానికంగా కూడా జాబ్‌మేళాలు నిర్వహిస్తుండటం వల్ల నిరుద్యోగులకు ఉపయోగకరంగా మారుతుందని ముఖ్యఅతిథిగా హాజరైన గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్ డి. రాజు అన్నారు. మంగళవారం కవాడిగూడ డివిజన్‌లోని నీరజానంద విజ్ఞాన కేంద్ర ఆర్య సమాజ్, కవాడిగూడ అర్జైజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీయువకుల నుంచి విశేష స్పందన లభించింది. 224 మంది నిరుద్యోగులు హాజరు కాగా 74 మందికి కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ హాజరై జాబ్ అపాయింట్‌మెంట్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నీరజానంద వైదిక్ విద్యాలయ అధ్యక్షుడు పి. జనార్దన్, కార్యదర్శి గడీల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి వనజకుమార్, ఆర్ఎస్ఎస్ సికింద్రాబాద్ విభాగ్ కార్యదర్శి భరతపూడి శ్రీనివాస్, అర్జైజ్ ఫౌండేషన్ డైరెక్టర్ నీలకంఠ మహదేవ్, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి సీత సంతోష్, శంకర్, మనోహర్, శ్రీకాంత్, స్వాతి, బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేశ్, డివిజన్ కార్యదర్శులు ఏ. ప్రభాకర్ గంగపుత్ర, కేశవరాజు, నాయకులు బొల్ల రమేశ్‌బాబు, నర్సింహచారి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

జాబ్ అపాయింట్‌మెంట్ పత్రాలను అందజేస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ

నాయీబ్రాహ్మణ ఫెడరేషన్‌కు పాలక మండలిని నియమించాలి

నాగరాజును సన్మానిస్తున్న రిటైర్డ్ డీఆర్వో సూర్యనారాయణ

సుల్తాన్‌బజార్, మే 28: నాయీబ్రాహ్మణ ఫెడరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం పాలక మండలిని నియమించాలని పలువురు నాయీబ్రాహ్మణ నాయకులు అన్నారు. మంగళవారం హనుమాన్‌టేక్డీలోని బీసీ సాధికారత భవన్‌లో నాయీబ్రాహ్మణ సంఘం నాయకుడు దేవరకొండ నాగరాజు ఆధ్వర్యంలో 13 సంఘాల నాయకులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు, చీకటి వెలుగు ఎడిటర్ కంది సూర్యనారాయణ, ప్రొఫెసర్ బాగయ్య, రిటైర్డ్ డీఆర్వో సూర్యనారాయణ మాట్లాడుతూ.. నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ మాత్రమే ఉండాలని, కార్పొరేషన్ అవసరం లేదని 13 సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజును రిటైర్డ్ డీఆర్వో సూర్యానారాయణ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త జాలిగామ ప్రభాకర్, రిటైర్డ్ ఎమ్మార్వో బాల్‌రాజ్, కామారెడ్డి నర్సింహులు, ప్రముఖ కవి డాక్టర్ రాపోలు సుదర్శన్, ఏముల సుధాకర్, విద్యాసాగర్, మానాల కిషన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో గ్రాండ్ హెల్త్ చాలెంజ్ ప్రారంభం

కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ వీసీ అండ్ ఎండీ ప్రవేశ పెట్టిన గ్రాండ్ హెల్త్ చాలెంజ్ 2.0 ప్రోగ్రాంను మంగళవారం మెహిదీపట్నం ఆర్టీసీ డిపోలో ప్రారంభించారు. డిపో మేనేజర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి వైద్య పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. అసిస్టెంట్ మేనేజర్ ఎన్. నమ్రత, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. వైద్యులు డిపోలో ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు.

- మెహిదీపట్నం

వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

చిక్కడపల్లి, మే 28 : శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం సుప్రభాతసేవ, మంత్రపుష్పం అనంతరం సాయంత్రం శ్రీ స్వామివారి రథోత్సవం జరిగింది. కార్యనిర్వాహణాధికారి కె.రామాంజనేయులు, వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

30న ఘటాభిషేకం..

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా 30న నిర్వహించే 81 కళశాల ఘటాభిషేకం కోసం భక్తులు సిబ్బందిని సంప్రదించాలని ఈవో సూచించారు. పాల్గొనే భక్తులు సంబంధిత రుసుం చెల్లించాలన్నారు. అభిషేకం చేయించిన భక్తలకు స్వామి వారి వెండిపూత ఘటాభిషేక అష్టలక్ష్మి కలశం ఇవ్వనున్నామని తెలిపారు.

వీర్‌సావర్కర్ జయంతి సందర్భంగా కాచిగూడలోని వీర్‌సావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు గోవింద్ రాఠి, శైలేందర్‌యాదవ్

- అబిడ్స్

వీరసావర్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం కాచిగూడ చౌరస్తాలోని వీరసావర్కర్ విగ్రహానికి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు, కాచిగూడ కార్పొరేటర్ ఉమాదేవి, నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేశ్‌యాదవ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుభాష్‌పటేల్, నందకిశోర్‌యాదవ్, వాసు, రాము, అశోక్‌కులకర్ణి, క్షీర్‌సాగర్, దిలీప్, హజరిబాబు, ఆర్. సంతోష్, బాలప్రసాద్ పాల్గొన్నారు.

- కాచిగూడ

జూన్10 నాటికి.. పాఠశాలలకు పుస్తకాలు

జూన్10 నాటికి పాఠశాలలకు పుస్తకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ ఈఓ చిరంజీవి, డిప్యూటీ ఐఎఎస్‌లు స్వరూప రాణి, జయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆయా పాఠశాలలకు ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు.

- కవాడిగూడ

ఎనిమిది మంది బైండోవర్

అబిడ్స్, మే 28 : అక్రమంగా మద్యం అమ్ముతున్న 8 మందిని బైండోవర్ చేసినట్లు మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ మహేశ్‌గౌడ్ తెలిపారు. బాదల్‌సింగ్ (శివలాల్‌నగర్), రాజు(దిలావర్‌గంజ్), శంకర్‌సింగ్ (మంగళ్‌హాట్, బోరియాగల్లీ), సురేశ్‌సింగ్(బలరాంగల్లీ, మాతావాలి బస్తీ), రాహుల్‌సింగ్ (హజారిహోటల్, తుల్జామాత మందిరం సమీప ప్రాంతం) , అమిత్ సింగ్ (గంగాబౌలి), సత్యనారాయణ సింగ్ (జుంగూర్ బస్తీ), రాహుల్‌సింగ్ (జిన్సిచౌరాహి) అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్నారు. వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకున్నా.. మార్పు రాకపోవడంతో యేడాది పాటు బైండోవర్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT HYDERABAD DISTRICT AT : HYDERABAD
O.S. NO. 1710 OF 2024
BETWEEN:
Sumitra Bai and others ...Plaintiffs
AND
All Concerned and another ...Defendants
NOTICE
Please take notice that the Plaintiffs had filed a above suit for Declaration of Legal Heirs of Deceased SHAM SUNDER AGARWAL. You hereby informed through this notice that if anybody have any objections or claims they may appear before above said Court, either personally or through Advocate on 03-06-2024 at 10.30 A.M, failing which the Hon'ble Court shall proceed further as per law.
(BY ORDER OF THE COURT)
K. VENKATAIAH, Advocate
#4-70/E, Flat No. 203, Prutvi Complex, Street No. 8, Habsiguda, Hyderabad-07, **Cell: 81062 84837.**